పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 సంచిక - 303 పేజీలు - 08 వెల - 05/- | శుక్రవారం 30-10-2026

2

కులం, మతం, డబ్బుతో దేశాన్ని

విభజించాలని చూస్తున్నారు: వెంకయ్య నాయుడు..

కులం, మతం, డబ్బుతో కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తున్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సానుకూల ఆలోచనలతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలు, నిబంధనలను పాటిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం బలోపేతమవుతుందని హితవు పలికారు. దేశ ప్రజలందరూ వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో 'భారత్ కీ సోచ్' మంత్రం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం పౌరుల విధులపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

బ్యాలెట్ ద్వారా బీజేపీకి

బుల్లెట్ దింపాం

ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్ నాగ్‌పూర్‌లోనే బీజేపీని ఓడించామన్న మహేశ్ గౌడ్

మోదీ నియోజకవర్గం వారణాసిలోనూ బీజేపీ ఓటమి పాలైందని వెల్లడి

ధైర్యముంటే మోదీ ప్రెస్ మీట్ పెట్టాలని సవాల్

రాబోయే ఎన్నికల్లో బీజేపీకి వంద సీట్లు కూడా రావని జోస్యం

"ఎన్ని గెలిచామన్నది కాదు, ఎక్కడ గెలిచామన్నది ముఖ్యం. బీజేపీ అబ్బ అయిన ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్‌లోనే బీజేపీని ఓడించి, బ్యాలెట్ ద్వారా బుల్లెట్ దింపాం" అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఆయన గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ నియోజకవర్గమైన వారణాసి, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న నాగ్‌పూర్‌లలో బీజేపీ ఓటమిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. నాగ్‌పూర్ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిజిత్ వంజారి, బీజేపీ అభ్యర్థి సుధాకర్ కోహ్లేపై 3,271 ఓట్ల తేడాతో విజయం సాధించారని మహేశ్ గౌడ్ గుర్తుచేశారు. బీజేపీకి కంచుకోటలాంటి, కేంద్ర మంత్రి గడ్కరీ, ఫడ్నవీస్ వంటి నేతలు ప్రచారం చేసిన నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ గెలవడం సాధారణ విషయం కాదన్నారు. ఇది బీజేపీ సిద్ధాంతాన్ని అక్కడి విద్యావంతులు, యువత తిరస్కరించడానికి నిదర్శనమని పేర్కొన్నారు. వారణాసిలో ఓటమి మోదీ పాలనపై ప్రజా వ్యతిరేకతను సూచిస్తోందని, ఈ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మోదీ తన వైఫల్యాలను అంగీకరించాలని డిమాండ్ చేశారు. ధైర్యముంటే ఈ ఫలితాలపై మోదీ ప్రెస్ మీట్ పెట్టాలని, గత 12 ఏళ్లుగా ఒక్క మీడియా సమావేశం కూడా నిర్వహించని ప్రధాని కేవలం ట్వీట్లకు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వ వ్యతిరేకత అనే బీజేపీ, వారణాసిలో ఓటమిని ఎందుకు మోదీకి వ్యతిరేకంగా చూడదని ప్రశ్నించారు. లక్నో నుంచి పట్నా వరకు బీజేపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయని, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సొంత ప్రాంతమైన గోరఖ్‌పూర్‌లో కేవలం 307 ఓట్ల మెజారిటీతో గెలవడమే దీనికి నిదర్శనమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మూడంకెల సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో బీజేపీయేతర శక్తులకు ప్రజా మద్దతు పెరుగుతోందని, ఆయనే తదుపరి ప్రధాని అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగతనం'ను నిరసిస్తూ నవంబర్ 1న ఢిల్లీలో భారీ నిరసన చేపట్టనున్నామని, జాబితా నుంచి తొలగించిన 13.3 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

2

ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీ

నియామకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

ఎన్సీఎల్టీ , ఎన్సీఎల్ఏటీ పనితీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీలను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పూర్తిగా హైజాక్ చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ట్రిబ్యునళ్ల స్వయంప్రతిపత్తిపై ప్రశ్నలు సంధిస్తూ, కాంట్రాక్టు నియామకాలతో జ్యుడీషియల్ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన

చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం: స్టీఫెన్ రవీంద్ర

2

బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. ఈరోజు (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు.

కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలను

ఉపసంహరించుకుంటున్నా: కొండా సురేఖ

2

బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన అంశంపై ఎమ్మెల్యే కొండా సురేఖ స్పందించారు. కేటీఆర్‌పై ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. విపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేశానని వివరణ ఇచ్చారు. అయితే.. ఆ సందర్భంలో కొన్ని నిరాధారమైన వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. రాజకీయ విమర్శలు చేసే సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామంపై స్పందిస్తూ తన వైఖరిని వెల్లడించారు.

2

క్యాన్సర్ మందుల ధరలకు బ్రేక్ పడలేదా? సుప్రీంకోర్టు

ఆదేశించినా మారని 37 ఔషధాల ధరలు!

క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న రోగులకు, వారి కుటుంబాలకు మళ్లీ తీవ్ర నిరాశే ఎదురైంది. క్యాన్సర్ మందుల ధరలను తగ్గించాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ, ఫార్మాస్యూటికల్ కంపెనీల వైఖరి వల్ల ఆశించిన స్థాయిలో ధరల ఊరట లభించలేదు. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) తాజాగా విడుదల చేసిన 543 బ్రాండ్ల క్యాన్సర్ ఔషధాల నూతన ధరల జాబితా ప్రకారం, నవంబర్ 9 నుంచి అమలులోకి రానున్న సవరించిన గరిష్ట రిటైల్ ధరలలో (ఎంఆర్‌పీ) కీలకమైన 37 పేటెంట్ క్యాన్సర్ మందుల ధరల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టమైంది.

కొండా సురేఖ బేషరతుగా

క్షమాపణలు చెప్పాల్సిందే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల విషయంలో మాజీ మంత్రి కొండా సురేఖ షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సురేఖ తన వ్యాఖ్యలను కేవలం వెనక్కి తీసుకుంటే సరిపోదని ఆయన స్పష్టం చేశారు.

2

ఓట్ల తొలగింపు సరైనదే: 'సర్'కు

అనుకూలంగా కర్ణాటక కాంగ్రెస్ మంత్రి వ్యాఖ్యలు

కర్ణాటక ఓటర్ల జాబితా నుంచి దాదాపు కోటి ఓట్లను తొలగించడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ మంత్రి సతీశ్ జార్కిహోళి సమర్థించారు. ఈ ప్రక్రియ నిబంధనల ప్రకారమే, అత్యంత పారదర్శకంగా జరిగిందని ఆయన స్పష్టం చేశారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, రెండు చోట్ల ఓటు ఉన్న డూప్లికేట్ ఓటర్ల పేర్లను మాత్రమే తొలగించారని, ఇది సరైన నిర్ణయమేనని ఆయన పేర్కొన్నారు.

2

కులం, మతం, డబ్బుతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారు: వెంకయ్య నాయుడు..

ఢిల్లీ:

కులం, మతం, డబ్బుతో కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తున్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సానుకూల ఆలోచనలతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలు, నిబంధనలను పాటిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం బలోపేతమవుతుందని హితవు పలికారు. దేశ ప్రజలందరూ వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో 'భారత్ కీ సోచ్' మంత్రం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం పౌరుల విధులపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్య నాయుడు కీలక ప్రసంగం చేశారు. మాజీ ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ.. వికసిత్ భారత్ కోసం ప్రజలంతా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. 'సర్వేజనా సుఖినోభవంతు', 'వసుధైవ కుటుంబం' అనే నినాదాలతో భారత్ ముందుకు సాగుతోందన్నారు. సమాజంలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవుతూ దేశభక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలని, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు ద్వారా ప్రజలు మార్పును సాధించవచ్చని చెప్పుకొచ్చారు.సమాజంలో శాంతియుత వాతావరణం ఎంతో ముఖ్యమని, అనవసర ఆందోళనల వల్ల నష్టం జరుగుతుందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. కుటుంబం నుంచి ప్రపంచం వరకు శాంతి ఎంతో అవసరమని చెప్పారు. పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా ప్రజల ఆలోచనా శక్తి, సృజనాత్మకత తగ్గకూడదనీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దేశానికి మేలు చేయాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనుకునే వారందరూ ఢిల్లీ మార్చ్‌కు రావాలి: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

ఓట్ చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించే మెగా మార్చ్‌కు అందరూ తప్పకుండా రావాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా కోరారు. ఇది ఒక రాజకీయ పార్టీ నడిపే మార్చ్ కాదని.. భారతదేశ ఆత్మ తరఫున నిర్వహిస్తున్న మార్చ్ అని రాహుల్ అన్నారు.'ఓట్ చోరీని అడ్డుకోవడానికి ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో నవంబర్ 1న మెగా మార్చ్ నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ మార్చ్‌లో పాల్గొనాలి. ఇది ఒక రాజకీయ పార్టీ నిర్వహిస్తున్న మార్చ్ కాదు. భారతదేశ ఆత్మ తరఫున నిర్వహిస్తున్న మార్చ్. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లతో విసిగిపోయిన వారందరూ.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడాలనుకునే వారందరూ ఈ మార్చ్‌లో పాల్గొనాలి. ఇది దేశం మొత్తం తెలిపే నిరసన. పోలీసుల లాఠీలకు భయపడకండి. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థి సంఘం ఈ మార్చ్‌లో పాల్గొనాలి. మీ ఆలోచనలు, వ్యక్తీకరణపై దాడి జరుగుతోందని భావిస్తే తప్పకుండా రండి' అంటూ రాహుల్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీ నియామకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

ఢిల్లీ:

ఎన్సీఎల్టీ , ఎన్సీఎల్ఏటీ పనితీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీలను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పూర్తిగా హైజాక్ చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ట్రిబ్యునళ్ల స్వయంప్రతిపత్తిపై ప్రశ్నలు సంధిస్తూ, కాంట్రాక్టు నియామకాలతో జ్యుడీషియల్ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా కాంట్రాక్టు నియామకాలను తక్షణమే నిలిపివేయాలని సూచించారు. యూపీఎస్సీ (ఖాళీలు), ఎస్ఎస్సీ (ఖాళీ) ద్వారా పారదర్శకంగా, క్రమబద్ధమైన నియామకాలు చేపట్టాలని సీజేఐ సూచించారు. ట్రిబ్యునళ్ల అధ్యక్షులకే నియామకాల విషయంలో పూర్తి స్వయంప్రతిపత్తి ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ట్రిబ్యునళ్లను తన ఆధీనంలో ఉంచుకోవాలని చూడటం శోచనీయమని సీజేఐ ధర్మాసనం మండిపడింది. తాత్కాలిక ఉపశమనంగా ప్రభుత్వ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఒరిజినల్ రికార్డులతో పారిపోయిన ఘటనలనూ ధర్మాసనం గుర్తుచేసింది. మరోవైపు, ఆరేళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రాత్రికి రాత్రే తొలగించవద్దని న్యాయస్థానానికి సీనియర్ అడ్వకేట్ మీనాక్షి అరోరా విజ్ఞప్తి చేశారు.

కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా: కొండా సురేఖ

హైదరాబాద్,

బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన అంశంపై ఎమ్మెల్యే కొండా సురేఖ స్పందించారు. కేటీఆర్‌పై ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. విపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేశానని వివరణ ఇచ్చారు. అయితే.. ఆ సందర్భంలో కొన్ని నిరాధారమైన వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. రాజకీయ విమర్శలు చేసే సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామంపై స్పందిస్తూ తన వైఖరిని వెల్లడించారు. కేటీఆర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల వెనుక వ్యక్తిగత దురుద్దేశం లేదని పేర్కొన్నారు.కేటీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను బాధపెట్టాలని గానీ.. వారి ప్రతిష్ఠకు భంగం కలిగించాలని గానీ తనకు ఎలాంటి ఉద్దేశం లేదని కొండా సురేఖ తెలిపారు. తన వ్యాఖ్యల వల్ల వారు నొచ్చుకుని ఉంటే చింతిస్తున్నానని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గతంలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. విపక్షంపై విమర్శలు చేసే క్రమంలో కొన్ని వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని ఆమె చేసిన ప్రకటన రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

ఓట్ల తొలగింపు సరైనదే: 'సర్'కు అనుకూలంగా కర్ణాటక కాంగ్రెస్ మంత్రి వ్యాఖ్యలు

కర్ణాటకలో కోటి ఓట్ల తొలగింపును సమర్థించిన మంత్రి సతీశ్

మరణించిన, నకిలీ ఓటర్ల పేర్లనే తొలగించారని స్పష్టీకరణ

ఓటర్ల జాబితా సవరణ అత్యంత పారదర్శకంగా జరిగిందని వెల్లడి

కర్ణాటక ఓటర్ల జాబితా నుంచి దాదాపు కోటి ఓట్లను తొలగించడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ మంత్రి సతీశ్ జార్కిహోళి సమర్థించారు. ఈ ప్రక్రియ నిబంధనల ప్రకారమే, అత్యంత పారదర్శకంగా జరిగిందని ఆయన స్పష్టం చేశారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, రెండు చోట్ల ఓటు ఉన్న డూప్లికేట్ ఓటర్ల పేర్లను మాత్రమే తొలగించారని, ఇది సరైన నిర్ణయమేనని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)లో ఎలాంటి గందరగోళం, అక్రమాలు జరగలేదని ఆయన తెలిపారు. ఈ చర్యల వల్ల అర్హులైన ఏ ఒక్క ఓటరు హక్కుకు భంగం కలగలేదని, బోగస్ ఓట్లను ఏరివేయడానికే ఈ ప్రక్రియ దోహదపడిందని వివరించారు.సర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకత కర్ణాటకకు సంబంధించినది కాదని జార్కిహోళి స్పష్టం చేశారు. బీహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను అమలు చేసిన తీరుపైనే తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. కర్ణాటకలో మాత్రం సిబ్బందికి సరైన శిక్షణ ఇవ్వడం, ముందస్తు సమాచారం అందించడం వల్ల సవరణ ప్రక్రియ సక్రమంగా పూర్తయిందని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంతే పద్ధతిగా, పారదర్శకంగా చేసి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలనే విధానం మంచిదే అయినా, దాన్ని అమలు చేసే తీరు సరిగ్గా ఉండాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని అన్నారు.

క్యాన్సర్ మందుల ధరలకు బ్రేక్ పడలేదా? సుప్రీంకోర్టు ఆదేశించినా మారని 37 ఔషధాల ధరలు!

క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న రోగులకు, వారి కుటుంబాలకు మళ్లీ తీవ్ర నిరాశే ఎదురైంది. క్యాన్సర్ మందుల ధరలను తగ్గించాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ, ఫార్మాస్యూటికల్ కంపెనీల వైఖరి వల్ల ఆశించిన స్థాయిలో ధరల ఊరట లభించలేదు. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) తాజాగా విడుదల చేసిన 643 బ్రాండ్ల క్యాన్సర్ ఔషధాల నూతన ధరల జాబితా ప్రకారం, నవంబర్ 9 నుంచి అమలులోకి రానున్న సవరించిన గరిష్ఠ రిటైల్ ధరలలో (వీరా) కీలకమైన 37 పేటెంట్ క్యాన్సర్ మందుల ధరల్లో ఎలాంటి మార్పూ లేదని స్పష్టమైంది.

రొమ్ము క్యాన్సర్ ఔషధం 'ఫెస్గో' దీని ఉమ్మడి డోస్ ధర అత్యధికంగా రూ. 4.93 లక్షలుగానే ఉంది.

నవంబర్ 9 నుంచి నుంచి కొత్త వీరాల అమలు

ఎన్‌పీపీఏ మొత్తం 643 బ్రాండ్ల నాన్-షెడ్యూల్డ్ క్యాన్సర్ ఔషధాల జాబితాను విడుదల చేసింది. సవరించిన ఈ నూతన గరిష్ఠ రిటైల్ ధరలు నవంబర్ 9 నుంచి అమలులోకి రానున్నాయి. అత్యంత వ్యయభరితమైన కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ మందుల ధరలు యథాతథంగా ఉండటంతో క్యాన్సర్ బాధితులపై ఆర్థిక భారం కొనసాగుతూనే ఉంది.

నిపుణుల అభిప్రాయం, హెచ్చరికలు

కేవలం ట్రేడ్ మార్జిన్ పరిమితులు విధించడం వల్ల రోగులకు లభించే ప్రయోజనం నామమాత్రమేనని ఆరోగ్య రంగ నిపుణులు పేర్కొంటున్నారు. విదేశీ పేటెంట్ కంపెనీల ఏకఛత్రాధిపత్యాన్ని, అధిక ధరలను అరికట్టాలంటే భారత ప్రభుత్వం తక్షణమే 'కంపల్సరీ లైసెన్సింగ్' నిబంధనను అమలు చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల దేశీయ కంపెనీలు కూడా ఈ మందులను సరసమైన ధరలకే తయారుచేసే అవకాశం లభిస్తుంది.

కొండా సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

గతంలో కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న కొండా సురేఖ

వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే సరిపోదన్న ప్రవీణ్ కుమార్

టామ్‌కామ్ సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల విషయంలో మాజీ మంత్రి కొండా సురేఖ షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సురేఖ తన వ్యాఖ్యలను కేవలం వెనక్కి తీసుకుంటే సరిపోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేటీఆర్‌పై తన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవి కావని, వాటిని వెనక్కి తీసుకుంటున్నానని కొండా సురేఖ తాజాగా చేసిన ప్రకటనపై ప్రవీణ్ కుమార్ స్పందించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అలాంటి వ్యాఖ్యలు చేయడం నేరమని, ఆమె మాటలు తెలంగాణ మహిళల, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశాయని ఆరోపించారు. కేటీఆర్ పెద్ద మనసుతో కోర్టుకు వెళ్లారని, వాస్తవానికి ఆమెపై క్రిమినల్ కేసు పెట్టాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లకు కూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు.ఇదే సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామిపై ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. జర్మనీలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి, ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 4.10 లక్షలు వసూలు చేశారని



ఆరోపించారు.ఉచితంగా ఇవ్వాల్సిన అవకాశాలకు డబ్బులు వసూలు చేయడమే కాకుండా, టామ్‌కామ్ పేరుతో కాకుండా 'ఫెయిర్ స్ట్రీట్' అనే ప్రైవేట్ సంస్థ పేరుతో ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. 200 మంది నుంచి డబ్బులు వసూలు చేసి, 10 మందిని కూడా జర్మనీకి పంపలేదని అన్నారు. మెకాట్రానిక్స్ ఉద్యోగం అని చెప్పి పంపిన ఓ యువకుడికి అక్కడ కత్తి ఇచ్చి బీఫ్, మటన్ కోయమన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ తన కుమారుడు గడ్డం వంశీకృష్ణను ఇలాగే పంపిస్తారా? అని ప్రశ్నించారు.

రాత్రికి రాత్రే పార్టీ మార్పు.. వైసీపీ కండువా!

పెనుకొండ

రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం.. పదవి కోసం పార్టీలు మారడం, రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోవడం సర్వసాధారణం. తాజాగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో చోటుచేసుకున్న పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. నిన్నటి వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగిన ఓ నాయకుడు.. టికెట్ దక్కకపోవడంతో పార్టీ మారి, ఏకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగడం చర్చనీయాంశంగా మారింది.పెనుకొండకు చెందిన బోయ శ్రీనివాసులు అలియాస్ జంపు శ్రీను గతంలో సర్పంచ్‌గా పనిచేశారు. సుమారు మూడు దశాబ్దాలుగా టీడీపీలో కొనసాగుతున్న ఆయన.. పెనుకొండ మున్సిపల్ చైర్మన్ పదవిని ఆశించినట్లు సమాచారం. ఈ క్రమంలో పార్టీ తరఫున టికెట్ కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ, చివరకు ఆయనకు నిరాశ ఎదురైంది.పెనుకొండ మున్సిపల్ చైర్మన్ టీడీపీ అభ్యర్థిగా త్రివేంద్రమూర్తి పేరును ప్రకటించడంతో జంపు శ్రీను అసంతృప్తికి గురయ్యారు. పార్టీలో ఇన్నేళ్లుగా కొనసాగినా తగిన గుర్తింపు, గౌరవం లభించలేదనే భావనతో ఆయన పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.టీడీపీలో చైర్మన్ టికెట్ దక్కకపోవడంతో జంపు శ్రీను వైసీపీ నేతలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అనంతరం మాజీ మంత్రి ఉషశ్రీ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ మారడమే కాకుండా, పెనుకొండ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూడా ఆయన తెరపైకి రావడం స్థానిక రాజకీయాల్లో అనూహ్య పరిణామంగా మారింది. నిన్నటి వరకు టీడీపీలో చైర్మన్ టికెట్ కోసం ప్రయత్నించిన నాయకుడు.. నేడు అదే పదవి కోసం వైసీపీ తరఫున పోటీకి సిద్ధమవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.జంపు శ్రీను పార్టీ మార్పుతో పెనుకొండ మున్సిపల్ చైర్మన్ పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. టికెట్ కేటాయింపులు, వ్యక్తిగత రాజకీయ ఆశయాలు, పార్టీ నాయకత్వ నిర్ణయాలు స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే చర్చ మొదలైంది. అయితే, ఈ పరిణామం ఎన్నికల ఫలితాలపై ఎంతవరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. నిన్న ఒక పార్టీ నాయకుడు.. నేడు మరో పార్టీ చైర్మన్ అభ్యర్థి! పెనుకొండలో చోటుచేసుకున్న ఈ రాజకీయ మలుపు మరోసారి రాజకీయాల్లో ఏదైనా సాధ్యమేనని చాటుతోంది.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం: స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్,

బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. ఈరోజు (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైస్ ఇల్లీగల్ బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్టాక్‌కు మించి బియ్యం నిల్వ చేస్తే కేసులు పెడతామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రైస్ మిల్లర్స్, హోల్ సేలర్స్, రీటైలర్స్‌ను పిలిచి బియ్యం ధరలు తగ్గించాలని చెప్తున్నామని అన్నారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయన్న దానిపై స్టడీ చేస్తున్నామని.. బియ్యం ధరలు తగ్గించని వారిపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 28 ఎల్ఎంటీ స్టాక్స్ ఉన్నాయని తెలిపారు. 25 కేజీలకు బదులు 23, 24 కేజీల రైస్ బ్యాగ్‌లను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని.. అలాంటి వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు.

వైసీపీని వీడి టిడిపిలోకి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 29 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ

కోడూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగ్రామమైన వేల్పనూరులో గురువారం చేరిక కార్యక్రమం జరిగింది. ఏ కోడూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకురాలు మాజీ ఎంపీటీసీ పకీరమ్మ కుమారులు నాగరాజు నాగేశ్వరరావు మైనార్టీ నాయకులు పఠాన్ బీసీ నాయకులు మధుకుమార్ రాజశేఖర్ యాదవ్ శివప్రసాద్ ప్రహ్లాద్ తదితరులు టిడిపిలో చేరిపోయారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వారందరికి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ పూట మీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులందరూ ఎమ్మెల్యే బుడ్డాకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డు మధుసూదన్ రెడ్డి. నీటి సంఘం చైర్మన్ శంకర్ రెడ్డి శివకుమార్ గ్రామ టిడిపి అధ్యక్షుడు మోహన్ రెడ్డి స్టాలిన్ రాజు బూత్ కన్వీనర్ కంబగిరి రాముడు తదితరులు పాల్గొన్నారు.

రెండవ వార్డ్ పివి నగర్ కు చెందిన

వందమంది టిడిపి నాయకులు వైసీపీ లో చేరిక..

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని రెండో వార్డు పివి నగర్ కు చెందినతిరుపాలు, చిన్న మాతంగి అశోక్ మరియు 100 మంది కుటుంబ సభ్యులతో కలిసి వైసిపి అభ్యర్థి మునయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో

వైసీపీలో చేరారు . ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కు చెందిన వారు చేరడం సంతోషకరంగా ఉందని, వారందరికీ మా కుటుంబం అండగా ఉంటుందని , రెండో వార్డులో ప్రతి ఒక్కరు వైసిపి అభ్యర్థి మునయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు . అదేవిధంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అండగా ఉంటాడని కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందగా ప్రజలు ప్రభుత్వంపై ఆవేశ పూర్వకంగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేస్తామని మీరందరూ వైసిపి అభ్యర్థులకు చైర్మన్ కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

రాష్ట్రస్థాయి కురాష్ పోటీలకు

చాగలమర్రి విద్యార్థిని దివ్యశ్రీ ఎంపిక......

చాగలమర్రి. అక్టోబర్ 29 . (పల్లె వెలుగు): నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కె.దివ్యశ్రీ అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి కురాష్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి తెలిపారు. విద్యార్థిని దివ్యశ్రీ ఈ ఘనత సాధించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శివలక్ష్మి పీడీ భారతితో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా చాగలమర్రి గ్రామీణ పట్టణములో నివసిస్తున్న కె.ఆంజనేయులు ధర్మపత్ని సుభద్ర ద్వితీయ కుమార్తె దివ్యశ్రీ రాష్ట్ర స్థాయి కురాష్ పోటీలకు ఎంపిక అయినందుకు మాకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు.విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

వివాహ, కేశ ఖండన కార్యక్రమాలకు

హాజరుయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, అక్టోబర్ 29,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గంలో వివాహ,కేశ ఖండన కార్యక్రమాలకు హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి

గడివేముల కేజీబీవీ పాఠశాలలో లో

మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం..

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల ప్రపంచ

మానసిక ఆరోగ్య మాసం సందర్భంగా నంద్యాల జిల్లా గడివేముల మండలంలోని కేజీబీవీలో విద్యార్థినులకు మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలికల చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (జీసీడో) శ్రీమతి టీ. జ్యోతి సూచనల మేరకు, జిల్లా కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సెలర్లు పెద్ద సురేష్,జ్యోతి, రత్న కిషోర్ ఆధ్వర్యంలో, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీమతి యం. రూబీనా అఫ్రిన్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.

థీమ్ 2026 : అనుభవాలను వినడం: నిజమైన స్వరాలు, నిజమైన మార్పు" (లేదా "జీవన అనుభవాలు వినటం, నిజమైన స్వరాలు, నిజమైన మార్పు"). ఈ సందర్భంగా కౌన్సెలర్లు మాట్లాడుతూ, మానసిక ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు. విద్యార్థినులు పరీక్షల ఒత్తిడి, ఆందోళన,

భయాన్ని అధిగమించేందుకు సానుకూల ఆలోచనలు, ఆత్మవిశ్వాసం అలవర్చుకోవాలని సూచించారు. అలాగే ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగాల నియంత్రణ, ఆత్మహత్యల నివారణ, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, ఆన్‌లైన్ భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

మానసిక సమస్యలు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా కౌన్సెలర్ల సహాయం తీసుకోవాలని సూచించారు. పిల్లల సహాయం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మానసిక ఆరోగ్య సహాయం కోసం టెలీ-మానస్ 14416 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా కార్యక్రమం జరిపి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది .అందరూ మాట్లాడుతూ, విద్యార్థినుల విద్యాభివృద్ధితో పాటు వారి మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుల సమగ్ర అభివృద్ధి: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు అర్బన్ 46, 40వ వార్డుల్లో అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

సైకిల్ గుర్తుకు ఓటేసి మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

డ్రైనేజీ, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి హామీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే వార్డుల్లోని మౌలిక వసతుల సమస్యలన్నింటినీ యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని పాణ్యం శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి స్పష్టం చేశారు.

కల్లూరు అర్బన్ పరిధిలోని 46వ వార్డు టీడీపీ అభ్యర్థి వై. సోమేశ్వరి, 40వ వార్డు లక్ష్మీపురం గ్రామ అభ్యర్థి చిన్న మారెన్న, అలాగే నగర మేయర్ అభ్యర్థి బొల్లేదుల విజయ ప్రత్యూషలకు మద్దతుగా ఆమె విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలనీల్లో కలియదిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు. స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ, సురక్షిత తాగునీటి సమస్యలను

మేయర్ మరియు కార్పొరేటర్ అభ్యర్థుల సహకారంతో శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నగర సర్వతోముఖాభివృద్ధికి టీడీపీ అభ్యర్థుల గెలుపు ఎంతో ఆవశ్యకమని పేర్కొంటూ, ఓటర్లు తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యురాలు శివమ్మ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అకేపోగు వెంకటస్వామి పాల్గొన్నారు. అలాగే 46వ వార్డు ముఖ్య నాయకులు పి.యు. మాదన్న, జవ్వాజి గంగాధర్ గౌడ్, భాస్కర్ గౌడ్, రఫీ, వెంకటేశ్వర రెడ్డి, నారాయణ గౌడ్, బిసన్న గౌడ్, తులసి కృష్ణ, కృష్ణం రాజు, జంగాల సుంకన్న, 40వ వార్డు లక్ష్మీపురం గ్రామ నాయకులు రాధాకృష్ణ రెడ్డి, రామిరెడ్డి, శివ, వేముల హరి, కళ్యాణ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కర్నూలు మున్సిపల్ ఎన్నికల్లో కూటమిదే విజయం

ప్రజల ఆశీర్వాదాలే మాకు బలం: మంత్రి టీజీ భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల

మంత్రి, కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్ నగరంలో సైకిల్ యాత్ర చేపట్టారు. నగరంలోని నమస్తే ఫంక్షన్ హాల్ వద్ద సైకిల్ యాత్ర ప్రారంభించిన మంత్రి 1, 3, 4, 5, 6, 7, 8, 9, 10వ వార్డుల మీదుగా సాగింది. సైకిల్‌పై పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల నాలుగు నెలల కాలంలో కర్నూలు నగర అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళు తున్నామని తెలిపారు. నగర అభివృద్ధి కోసం ఇప్పటికే అనేక పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నామని మంత్రి వెల్లడించారు. కర్నూలు నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. నగర అభివృద్ధి ఒక క్రమపద్ధతిలో కొనసాగేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వివరించారు. కర్నూలు నగరంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడం ఎంతో అవసరమని మంత్రి టీజీ భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్పొరేటర్, మేయర్ అభ్యర్థినీ ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ప్రజల మద్దతుతో కర్నూలును మరింత అభివృద్ధి చేస్తాం

సైకిల్ యాత్ర సందర్భంగా మంత్రి టీజీ భరత్ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. నగర ప్రజల ఆశీస్సులతో కర్నూలును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారాలు చూపుతూ, కర్నూలు నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మంత్రి టీజీ భరత్ కోరారు.

జోరుగా ఈడిగ గోవింద్ గౌడ్ ఎన్నికల ప్రచారం!

జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల్లోకి..
మద్దతు కోరుతూ గ్రామాల్లో విస్తృత పర్యటన
ప్రజాసేవే లక్ష్యంగా ఈడిగ గోవింద్ గౌడ్
ఏసీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి

హోళగుంద పల్లె వెలుగు అక్టోబర్ : 29 హోళగుంద మండలంలో ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా గుర్తింపు పొందిన ఈడిగ గోవింద్ గౌడ్ జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, పేదలకు అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు తనకు మద్దతు తెలిపి ఏసీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గత ఎన్నో సంవత్సరాలుగా రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఈడిగ గోవింద్ గౌడ్ తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుని తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలకు చేరువయ్యారు.

సామాజిక సేవలో ప్రత్యేక గుర్తింపు

రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొన్నారు. పేద కుటుంబాలకు సహాయం చేయడం, సామూహిక వివాహాలకు తోడ్పడడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సహకరించడం వంటి కార్యక్రమాల ద్వారా సేవా కార్యక్రమాల్లో తనదైన పాత్ర పోషించారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

హోళగుంద మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు గోవింద్ గౌడ్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొంటున్నారు.

ఈ ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించి, ప్రజాసేవకు సహకరించాలని ఓటర్లను కోరుతున్నారు. జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి ఈడిగ గోవింద్ గౌడ్‌కు ఏసీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మద్దతుదారులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

బిలకలగూడూరు గ్రామంలో జనసేన అభ్యర్థిల గెలుపు కోసం ప్రచారం ముమ్మరం..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామంలో జనసేన అభ్యర్థుల గెలుపు కోసం మండల జనసేన

మండల అధ్యక్షుడు ధరణి చంద్రమోహన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీకి ఎంపీటీసీ అభ్యర్థిగా సిరిపురెడ్డి పార్వతమ్మ, జడ్పిటిసి అభ్యర్థి దివ్యవాణి, వీరిద్దరూ మండలంలో జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను తమ పవిత్రమైన ఓటును గాజు గ్లాస్ పై వేసి వేయించి గెలిపించాలని గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని కొనియాడారు. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తనకు అప్పగించిన శాఖల్లో వినూత్న విధానాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి,పుల్లారెడ్డి,చంద్రమోహన్, జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు అర్బన్ 46, 40వ వార్డుల్లో జోరుగా ఇంటింటి ప్రచారం
మేయర్, కార్పొరేటర్ అభ్యర్థుల తరపున ఓట్లు అభ్యర్థించిన పాణ్యం ఎమ్మెల్యే
కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలుపునకు శ్రీరామరక్ష

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని, నగర సమగ్ర ప్రగతి కోసం టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి పిలుపునిచ్చారు.

కల్లూరు అర్బన్ పరిధిలోని 46వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వై. సోమేశ్వరి, 40వ వార్డు లక్ష్మీపురం గ్రామ టీడీపీ అభ్యర్థి చిన్న మారెన్న, అలాగే మేయర్ అభ్యర్థి బొల్లేదుల విజయ ప్రత్యూషల గెలుపును కాంక్షిస్తూ గౌరు చరితారెడ్డి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీలలో పర్యటిస్తూ కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానిక

సమస్యల పరిష్కారం, వార్డుల సర్వతోముఖాభివృద్ధి కేవలం టీడీపీతోనే సాధ్యమని పేర్కొంటూ, ఓటర్లు తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యురాలు శివమ్మ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అకేపోగు వెంకటస్వామి పాల్గొన్నారు.

వీరితో పాటు 46వ వార్డు నాయకులు పి.యు. మాదన్న, జవ్వాజి గంగాధర్ గౌడ్, భాస్కర్ గౌడ్, రఫీ, వెంకటేశ్వర రెడ్డి, నారాయణ గౌడ్, బిసన్న గౌడ్, తులసి కృష్ణ, కృష్ణం రాజు, జంగాల సుంకన్న, అలాగే 40వ వార్డు లక్ష్మీపురం గ్రామ నాయకులు రాధాకృష్ణ రెడ్డి, రామిరెడ్డి, శివ, వేముల హరి, కళ్యాణ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అర్హులైన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోండి.

రుద్రవరం. పల్లె వెలుగు : అర్హులైన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల పరిధిలోని ఎంపీటీసీ / జెడ్పీటీసీ ఎన్నికలు--2026కు సంబంధించి, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హులైన ఉద్యోగుల సౌకర్యార్థం 30. 31 తేదీలలో రుద్రవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి అర్హత కలిగిన ఉద్యోగులందరూ పై తేదీలలో రుద్రవరం మండల పరిషత్ కార్యాలయం లో హాజరై, సంబంధిత ఎన్నికల నిబంధనల ప్రకారం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని అర్హులైన ఉద్యోగులందరికీ తెలియజేసి, ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

● 487 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి ● 4,79,861 మంది ఓటర్లు.. 68 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం ● ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు పక్కా ప్రణాళిక ● అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈ నెల 31న పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ, నవంబర్ 1న పోలింగ్, బ్యాలెట్ బాక్సుల స్వీకరణ, భద్రత, నవంబర్ 3న ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం ఆయన నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి నగర శివార్లలోని అథెనా స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు హాళ్లను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్)లో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహించిన తుది దశ శిక్షణకు హాజరై ఎన్నికల మార్గదర్శకాలపై దిశానిర్దేశం చేశారు. ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో ఉన్న ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. అనంతరం ఎస్టీబీసీ కళాశాలలో 61వ వార్డుకు సంబంధించిన ఐదు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. నగరపాలక సమావేశ భవనంలో ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలింపు, రూట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు, శాఖలను సమన్వయం చేస్తూ పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఓటర్లకు, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. కర్నూలు నగరపాలక సంస్థ ఓటరు జాబితా ప్రకారం 68 వార్డుల పరిధిలో మొత్తం 4,79,861 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 2,32,508 మంది పురుషులు, 2,47,295 మంది మహిళలు, 58 మంది ఇతర ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరంలో 130 ప్రదేశాల్లో 487 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 181 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 153 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 153 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. పోలీసుల సూచనల మేరకు 306 పోలింగ్ కేంద్రాల్లో 612 సిసి కెమెరాలను అమర్చినట్ల పేర్కొన్నారు. ఆయా కేంద్రాల్లో పరిస్థితులకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 23 మంది రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), 45 మంది సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు), 22 మంది జోనల్, సెక్టోరల్ అధికారులు, 68 మంది రూట్ అధికారులతో విధులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణకు 600 మంది ప్రిసైడింగ్ అధికారులు, 600 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 2,400 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించి, శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో సిబ్బంది కొరత తలెత్తకుండా అదనపు సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి విధులపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పోలింగ్ నుంచి బ్యాలెట్ బాక్సుల స్వీకరణ వరకు పాటించాల్సిన విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించినట్లు కమిషనర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు విధులను సమర్థంగా నిర్వహించేందుకు 163 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 653 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 163 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు వెల్లడించారు. ఇప్పటికే నిర్వహించిన శిక్షణతోపాటు తుది దశ శిక్షణలోనూ కౌంటింగ్ ప్రక్రియ, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, లెక్కింపు సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 31న పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ చేసేందుకు అథెనా స్కూల్ ప్రాంగణంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను స్వీకరించడం, వాటిని భద్రపరచడం, కౌంటింగ్‌కు తరలించే వరకు భద్రత కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు హాళ్లలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ఎన్నికల సామగ్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులు కల్పించినట్లు వివరించారు. అథెనా స్కూల్ మైదానంలో నిష్క్రమణ కోసం ప్రత్యేక రహదారి నిర్మించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 3న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 145 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి వార్డుకు ఒక టేబుల్‌తోపాటు ఎక్కువ మంది ఓటర్లు ఉన్న వార్డులకు అదనపు టేబుళ్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, వేగంగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో సిబ్బంది విధుల కేటాయింపు, ఓట్ల లెక్కింపు నిర్వహణ, ఫలితాల నమోదు వంటి అంశాల్లో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక



చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, అక్రమ నగదు పంపిణీ తదితర అంశాలపై నిఘా ఉంచేందుకు ఆరు స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, మూడు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ బృందాలు, ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు, సిబ్బందికి అవసరమైన వసతులు వంటి అంశాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి విభాగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అప్పగించిన విధులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో సమన్వయం, ముందస్తు ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ కీలకమని భావిస్తూ కమిషనర్ చల్లా ఓబులేసు వివిధ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం, అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం ద్వారా ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతూ, ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ, పోలింగ్ కేంద్రాల వర్గీకరణ, భద్రతా ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, మేనేజర్ జునైద్, ఆర్వో వాజిద్, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఏఈలు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం..

పాణ్యం అక్టోబర్ 29 స పల్లె వెలుగు : అభివృద్ధిని ఆదరించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ మాజీ ఎంపీటీసీ నల్లల విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. పాణ్యం

మండలం కౌలూరు గ్రామంలో గురువారం సాయంత్రం ఎంపీటీసీ అభ్యర్థి మన్నే మరియమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లల విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆదరించాలని కోరారు. తాగునీరు, సిసి రోడ్లు,మౌలిక సదుపాయాల కల్పనలో గౌరు చరిత రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి జడ్పిటిసి, ఎంపిటిసి టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ అభ్యర్థి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. గ్రామంతో పాటు ఎస్సీ కాలనీలోనూ పర్యటించి ఓటర్లతో మమేకమయ్యారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరుతూ ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రచార సమయంలో గ్రామస్థులు అభ్యర్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అయ్యప రెడ్డి,రామేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న బాలయ్య,ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పాణ్యంలో జోరందుకున్న టీడీపీ ఎన్నికల ప్రచారం..

పాణ్యం అక్టోబర్ 29 పల్లె వెలుగు : మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. గురువారం టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి నంద్యాల రవికుమార్, మద్దూరు ఎంపీటీసీ అభ్యర్థి అల్లూరి నాగశేషు,గోరుకల్లు ఎంపీటీసీ అభ్యర్థి నంద్యాల మునిలక్ష్మీదేవితో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఓటర్లను, వ్యాపారులను వ్యక్తిగతంగా కలుసుకుని తమకు మద్దతు తెలపాలని అభ్యర్థులు కోరారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు సహకారం అందించడం, మహిళల సంక్షేమం, అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని కోరుతూ, తమ ఎన్నికల గుర్తు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జయరాం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన సైకిల్ గుర్తుకే మీ పవిత్రమైన ఓటు వేసి గెలిపించండి. పంట బ్రదర్స్

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలం బూజనూరు, గ్రంధి వేముల గ్రామాల అన్నీ రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన తెలుగుదేశం సైకిల్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, పంట వంశీధర్ రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి బొచ్చు చిన్నబాబు అన్నారు. గురువారం గ్రంధి

వేముల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. మీరు అందని కష్టకాలంలో నీటిని అందించి ఆదుకున్నామని, ఇంతకాలం సర్పంచ్ పదవిలో ఉన్న ఎటువంటి అభివృద్ధి గత ప్రభుత్వం వారు చేయలేదన్నారు. సర్పంచ్ ఓట్లకు వెళ్ళకముందే వీధి వీధికి వీధిలైట్లు వేసి గ్రామాల్లో వెలుగులు తెచ్చుమన్నారు. అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నామని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పంట రామచంద్రారెడ్డి, ఎస్వి రామ్మోహన్ రెడ్డి, పంట మద్దిలేటిరెడ్డి, పంట శివకుమార్ రెడ్డి, పంట చంద్రహాసిరెడ్డి బూజునూరు, గ్రంధివేముల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్యవైశ్య నూతన అధ్యక్షుడిగా కాలువ నాగేశ్వరావు

బనగానపల్లె,అక్టోబర్ 29,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికలో కాలువ నాగేశ్వరావు భారీ మెజారిటీతో గెలుపొందారు, మొత్తం 168 ఓట్లు పోలవ్వగా నాగేశ్వరావు కు 99 ఓట్లు, ప్రత్యర్థి పెండెకంటి సుబ్రహ్మణ్యం కు 69 ఓట్లు పడ్డాయి, 30 ఓట్ల మెజారిటీ తో నాగేశ్వరావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులు వినోద్ కుమార్ ఆయనను ఎన్నికైనట్లు ధ్రువపత్రము అందజేశారు, నాగేశ్వరావు ఎన్నిక పట్ల ఆర్యవైశ్యులు హార్షం తెలిపారు

ఎన్నికల నిర్వహణలో భద్రత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.

స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం బేతంచర్ల మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే పాఠశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ సెంటర్, ఓట్ల లెక్కింపు హాళ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన వసతులను సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు సూచించారు. రిసెప్షన్ సెంటర్‌లో ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడంతో పాటు, ఓట్ల లెక్కింపు హాళ్లలో నిర్వహణలో సమన్వయంతో పనిచేసి ఎన్నికల

సిబ్బందికి అనుకూలమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని, విధుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డోన్ ఆర్డీఓ నరసింహులు, తహసీల్దార్ నాగమణి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

పచ్చ దండుతో ప్రచారానికి

జెడ్ పి టి సి అభ్యర్థి తులసిరెడ్డి



బండిఅత్మకూరు పల్లెవెలుగు అక్టోబరు 29: పచ్చ దండుతో ప్రచారానికి జెడ్ పి టి సి అభ్యర్థి తాతిరెడ్డి తులసిరెడ్డి శ్రీకారం చుట్టారు. బండి ఆత్మకూరు మండలానికి జడ్పిటిసి అభ్యర్థిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ తరపున తులసి రెడ్డి పోటీ చేస్తున్నారు. ముందుగా గురువారం ఉదయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గంగా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయంలో తులసి రెడ్డి పూజలు నిర్వహించారు. తదనంతరం మండలంలోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్లు, యూనిట్లు, బూతు ఇన్చార్జీలు, నీటి సంఘం అధ్యక్షులతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. కార్యకర్తల, నాయకుల సందడితో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కలకలలాడింది. గురువారం సాయంత్రం అభ్యర్థి తాతిరెడ్డి తులసిరెడ్డి చిన్నదేవలాపురం గ్రామానికి చేరుకున్నారు. నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి పార్టీ శ్రేణులను సిద్ధం చేశారు. చిన్నదేవలాపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారపురెడ్డి కుంటకు చెందిన గిరిజనులు పెద్ద ఎత్తున చిన్నదేవలాపురం గ్రామానికి చేరుకున్నారు. మెడలో తెలుగుదేశం పార్టీ కండువాలు తలకు పచ్చ బ్యాడ్జీలు కట్టుకొని గిరిజనులు ఆ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తర్వాత గ్రామానికి చేరుకున్న తాతిరెడ్డి తులసి రెడ్డి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని మూల కావడంతో పార్టీ నుండి ప్రచారం నిర్వహించేముందు ఇక్కడినుండే పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతూ ఉంది. పూజ అనంతరం చిన్నదేవలాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రచార అస్త్రాలుగా చేసుకొని ప్రచారానికి కదిలారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా వ్యవహరిస్తూ, పార్టీకి విస్తృతంగా సేవలందించడం వల్ల, పార్టీ తనను గుర్తించి రాష్ట్రస్థాయిలో కీలక పదవులను అందించడం జరిగిందని తులసి రెడ్డి ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తలకు భవిష్యత్తులో ఎంతో గుర్తింపు లభిస్తుందన్న విషయానికి తానే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దినేని శివుడుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తులసిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాబలం, రాజకీయ నాయకుల అండదండలతో సేవ చేసే భాగ్యం కల్పించాలని తులసిరెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, బూతు కన్వీనర్ లింగంపల్లి వెంకటేశ్వర్లు బంగి శ్రీనివాసులు, పాల శంకర్, కొర కంచి శంకర్, తోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు, పాల్గొన్నారు.

నాటు సారా అమ్మితే కఠిన చర్యలు

బనగానపల్లె, అక్టోబర్ 29, పల్లెవెలుగు నాటు

సారా అందుకే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ సతీష్ పేర్కొన్నారు గురువారం మండలంలోని చిన్న రాజు పాలెం తండా, పసుపుల తండా బనగానపల్లె పట్టణంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు . స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాటు సారా నిర్మూలనకు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సాధు రవికుమార్ ఆదేశాల మేరకు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఎక్సైజ్ బృందాలు దాడులు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ మాట్లాడుతూ

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, నాటుసారా తయారీని పూర్తిగా నిర్మూలించేందుకు చిన్న రాజు పాలెం తండా, పసుపుల తండా,

బనగానపల్లె పట్టణంలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. నాటు సారా మాని ప్రత్యామ్నాయ వ్యాపారాల ద్వారా జీవనోపాధి పొందాలన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, నాటుసారా తయారీ , విక్రయాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో నంద్యాల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి , సబ్ ఇన్స్పెక్టర్ సురేష్,కోవెలకుంట్ల ఎక్సైజ్ సీఐ వేణుగోపాల్ రెడ్డి,ఆళ్లగడ్డ ఎక్సైజ్ ఎస్ఐ సరస్వతి , నంద్యాల ఈఎస్ టి ఎఫ్ ఎస్ఐ రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నవంబర్ 1న మున్సిపల్ ఎన్నికల

నిర్వహణకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు.

సుమారు 1,925 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు.

-జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ .

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నవంబర్ 1వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు సుమారు 1,925 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ఇతర శాఖల సిబ్బందిని నియమించి విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, పట్టణాల్లోని ముఖ్యమైన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, అక్రమ నగదు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

సివిల్ పోలీస్ మరియు రిజర్వు విభాగాల సిబ్బంది వివరాలు

ఎన్నికల భద్రత విధుల నిర్వహణ కోసం సివిల్ పోలీస్ విభాగం నుంచి అదనపు ఎస్పీ -- 2, డీఎస్పీలు -- 5, ఇన్‌స్పెక్టర్లు -- 40, సబ్ ఇన్‌స్పెక్టర్లు -- 60, మందిని నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళు ,, మహిళా కానిస్టేబుళ్లు కలిపి మొత్తం మొత్తం 1404 మంది ఎన్నికల బందోబస్తు విధులకు కేటాయించడం జరిగింది.

వీరికి అదనంగా అదనంగా ఏపీఎస్పీకి చెందిన రెండు ప్లాటూన్లలో మొత్తం 40 మంది సిబ్బందిని బందోబస్తు విధులకు కేటాయించి, అవసరమైన ప్రాంతాల్లో పటిష్ట భద్రత కల్పించేలా ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఇతర శాఖల సిబ్బందితో సమన్వయ ఏర్పాట్లు

ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖకు సహకారంగా గ్రామ/వార్డు మహిళా కార్యదర్శులు 460 మందిని విధుల్లో నియమించడం జరిగింది. అదేవిధంగా అగ్నిమాపక శాఖ, అటవీ శాఖలకు చెందిన 21 మంది సిబ్బందిని కూడా భద్రత ఏర్పాట్లలో భాగస్వామ్యం చేస్తూ సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టడం జరిగింది.

అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు

ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టే ఉద్దేశంతో నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువులను జిల్లాలోకి అక్రమంగా తరలించకుండా అడ్డుకునేందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 20 చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో రెండు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, తొమ్మిది అంతర్‌జిల్లా చెక్‌పోస్టులు ఉన్నాయి.

ఈ చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు, అనుమానాస్పద రవాణాపై నిఘా, అక్రమ నగదు మరియు మద్యం తరలింపుపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టేలా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక బలగాలు, మొబైల్ టీమ్‌లు

జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, సమస్యాత్మక ప్రాంతాల్లో తక్షణమే స్పందించేందుకు, ఎన్నికల నియమావళి అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.

42 పికెట్లు:

ముఖ్యమైన ప్రాంతాలు, సమస్యాత్మక ప్రదేశాల్లో నిరంతర నిఘా, భద్రత కల్పించేందుకు. 36 రూట్ మొబైల్స్: నిర్ణీత మార్గాల్లో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ పరిస్థితులను పర్యవేక్షించేందుకు.

15 స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు: అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి శాంతిభద్రతలను అదుపులోకి తీసుకునేందుకు.

5 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు: ప్రత్యేక పరిస్థితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైన చర్యలు చేపట్టేందుకు.

13 షాడో పార్టీలు: అనుమానాస్పద కార్యకలాపాలు, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై నిఘా ఉంచేందుకు.

16 ఫ్లయింగ్ స్క్వాడ్లు: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై పర్యవేక్షణ నిర్వహించి, ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు.

5 ఎంసీసీ బృందాలు: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును పర్యవేక్షించేందుకు.

5 వీఎస్‌టీ బృందాలు: ఎన్నికలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలు, ఖర్చులు తదితర అంశాలపై నిబంధనల ప్రకారం పర్యవేక్షణ నిర్వహించేందుకు.

ఈ బృందాలన్నీ సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టింది. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడంతోపాటు ఎన్నికల సమయంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు గమనించినట్లయితే సంబంధిత పోలీస్ అధికారుల దృష్టికి లేదా 112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సమాచారం పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి చేయడమైనది.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

బండిఆత్మకూరు -1 ఎంపిటిసి అభ్యర్థి బైరెడ్డి లక్ష్మిరెడ్డి ప్రచారం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 29 : --బండి ఆత్మకూరు 1

ఎంపీటీసీగా టిడిపి పార్టీ అభ్యర్థి బైరెడ్డి లక్ష్మిరెడ్డి గురువారం సాయంత్రం ఇంటింట ప్రచారం నిర్వహించారు. బండి ఆత్మకూరు లోని మఠంపేట కుమ్మరి కుంట శివాలయం ప్రాంతాలలో టిడిపి కార్యకర్తలతో కలసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆశీస్సులతో బండి ఆత్మకూరు --1 ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో బండి ఆత్మకూరు గ్రామం అభివృద్ధి చెందిందని, గ్రామంలో అంతర్గత రహదారులతో పాటు ఎన్నో ఏళ్లుగా ఉన్న ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.మరో రూ.2.20 కోట్ల రూపాయలతో బస్ స్టాండ్ నుండి సీసీ రోడ్లతో పాటు, వీవర్స్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అండదండలు సహకారంతో పరిష్కారం చూపినట్లు తెలిపారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో తనని గెలిపించాలని బైరెడ్డి లక్ష్మిరెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జ చంద్ర శేఖర్ రెడ్డి ,వేల్పుల గంగాధర్,కోడి పుల్లయ్య ,వెంకటేష్ భాస్కర్,మదన గోపాల్,శివారెడ్డి,జస్వంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలసమరానికి సామాగ్రి సిద్ధం

-బ్యాలెట్బాక్సులను సిద్ధం చేస్తున్న దృశ్యం

దొర్నిపాడు అక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలో జరగబోయే స్థానిక సంస్థల జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి అధికారులు సామాగ్రిని సిద్ధం చేస్తున్నారు. మండలంలోని 7 ఎంపీటీ జడ్పిటిసి

స్థానాలకు 25 పోలింగ్ కేంద్రాలను ఎర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ విడివిడగ బ్యాలెట్ బాక్స్ లను ఏర్పాటు చేశారు. గ్రామాల వారిగా ఓటర్ల వివరాలు అమ్మిరెడ్డినగరంలో 1,382, చాకరాజువేములలో 5,032, దొర్నిపాడులో 4,519, గుండుపాపలలో 1, 738. క్రిష్టిపాడులో 1.633. రామచంద్రాపురంలో 2,044, డబ్ల్యూ గోవిందిన్నెలో 3,751 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ట్రాన్స్ జెండర్ 1, పురుషులు 10,170, మహిళలు 10,238 మొత్తం 20,259 మంది ఓటర్లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగరాజు, ఎంపీడీవో సావిత్రి మాట్లాడుతూ ఎన్నికల సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు

తెలుగుదేశం పార్టీలో చేరిన 15వ వార్డు వైసీపీ నాయకుడు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని 15వ వార్డుకు చెందిన వైసీపీ యువ నాయకుడు శశిధర్ (చోటు) తెలుగుదేశం పార్టీలో చేరారు. వడ్డగేరిలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్

సమక్షంలో ఆయనతో పాటు పెద్ద ఎత్తున యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ జీవితాంతం టీడీపీతోనే ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వంలో నగరంలోని ప్రతి వార్డులో అబివృద్ధి జరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. జిల్లాకు వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొస్తున్నట్లు చెప్పారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే కూటమి ఇలాగే అధికారంలో ఉండాలన్నారు. వైసీపీ నాయకులు మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం తప్ప ఏమి చేయలేదన్నారు. తాము అభివృద్ధి చేసి ప్రజల వద్దకు వెళ్తున్నట్లు మంత్రి చెప్పారు. పార్టీలో చేరిన శశిధర్ మాట్లాడుతూ తనతో పాటు వందల మంది యువకులు టీడీపీకి మద్దతుగా వచ్చారని చెప్పారు. ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేస్తామన్నారు.

ఇంటింటిప్రచారాన్నిప్రారంభించిన టిడిపి అభ్యర్థిని

దొర్నిపాడుఅక్టోబర్ 29 పల్లెవెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలోని

రామచంద్రపురం గ్రామంలో గురువారం ఎంపీటీసీ ఎన్నికల ప్రచారాన్ని టిడిపి ఎంపీటీసీ అభ్యర్థిని పాదం సుస్మిత టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు, ఈ సందర్భంగా ఎంపిటిసి అభ్యర్థి సుస్మిత టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమిప్రభుత్వం హయాంలోజరిగిన అభివృద్ధిని వైఫల్యాలను ప్రచార హస్తాలుగా

చేసుకొనిప్రచారాన్నిప్రారంభించారు టిడిపి అభివృద్ధిని భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు సిద్ధినారాయణ వెంకటస్వామి, అమరసాని రవి ఏలిసా, ప్రజలను కోరారు, వైసిపి పాలనలో జరిగిన వైఫల్యాలు కూటం ప్రభుత్వ చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారుఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పాదం శ్రీనివాసులు ,రఘురాముడు మల్లికార్జున,శీను పాల్గొన్నారు

4 వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి జగతప్ శ్రీ లత ఎన్నికల ప్రచారం ,,,,,,

అభివృద్ధి చేసి చూపిస్తా గెలిపించండి,,,,,,

కౌన్సిలర్ అభ్యర్థి శ్రీలత,,,,,

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు అక్టోబర్ 29 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జగతప్ శ్రీ లత చైర్మన్ అభ్యర్థి మాచాని సునీత ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. వార్డులో ప్రజలను కలుస్తూ అభివృద్ధి చూసింది ఓటు వేయండి అంటూ ప్రజలకు అభివాదం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. చెప్పాం చేస్తున్నాం అనే నినాదంతో ప్రజలకు తమ సందేశాన్ని తెలియజేస్తూ, ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే, ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో సైకిల్ గుర్తును గుర్తించి, తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని ప్రజలను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోనెపోగు అనిల్ కుమార్, కదిరి కోట శాంతిరాజ్, టైటాన్స్ ,అఖిల్, మద్రిక్ కిరణ్, కదిరి కోట శాంతన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'దీక్షారంభం' ఇండక్షన్ ట్రైనింగ్



బనగానపల్లె, అక్టోబర్ 29, పల్లెవెలుగు పట్టణంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 'దీక్షారంభం' (ఇండక్షన్ ట్రైనింగ్) ప్రోగ్రామ్‌ను గురువారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి. ప్రమీల మాట్లాడుతూ, కొత్తగా చేరిన విద్యార్థులు కళాశాలలో తెలియని అంశాలను అధ్యాపకుల నుంచి, సీనియర్ విద్యార్థుల నుంచి తెలుసుకోవాలన్నారు. నిరంతరం కళాశాలకు హాజరై, క్రమశిక్షణతో మెరుగైన జీవితాన్ని అలవర్చుకోవాలన్నారు. ఇంగ్లీష్ అధ్యాపకురాలు డా. జి. నీతమ్మ మాట్లాడుతూ కళాశాలలో అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మెరుగైన జ్ఞానాన్ని సంపాదించుకోవన్నారు. అధ్యాపకులందరూ తమ శాఖలను విద్యార్థులకు పరిచయం చేస్తూ, సంబంధిత కార్యక్రమాలు, సహ-పాఠ్యాంశ కార్యకలాపాల గురించి వివరించారు. కళాశాలలో ఉన్న గ్రంథాలయం, విశాలమైన ఆటస్థలం, ఎన్‌సీసీ , ఎన్ఎస్ఎస్, జెకెసీ , స్కిల్ హబ్ వంటి సౌకర్యాలను ఉపయోగించుకుని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ లెక్చరర్ బి. శివశంకర్ నాయక్ , అధ్యాపకులు ,మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితే విజయం సాధించవచ్చు

బనగానపల్లె, అక్టోబర్ 29, పల్లెవెలుగు ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అని శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు గురువారం మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ జె కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో ఆర్మీ సైనికుడు పోచా వెంకటేశ్వర రెడ్డి సహకారంతో పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రచించిన మొదటి ర్యాంకు వంద సూత్రాలు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బ్రహ్మానంద ఆచారి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రణాళిక బద్ధంగా ప్రతి ఒక్కరూ టైం విలువ తెలుసుకొని చదివితే అత్యధిక మార్పులు సాధించవచ్చు అన్నారు. ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గౌరీ శంకర్, ఆర్మీ సైనికుడు పోచా వెంకటేశ్వర రెడ్డి , ఉపాధ్యాయులు సాంబశివారెడ్డి, గోపాల్, రఫీక్ హమ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీకి మరో గట్టి షాక్..

చిన్నమారివీడు గ్రామం నుండి టీడీపీలోకి భారీగా చేరికలు,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 29 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల

మండలం చిన్నమారివీడు గ్రామం వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ బోయ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ బసప్ప, చంద్ర, దొరబాబు, రామచంద్ర, భూపాల్, విద్యాసాగర్, అరవింద్ మరియు వారి 80 మంది అనుచరులు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ వైఫల్యాలు, గత పాలనపై అసంతృప్తి, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఆకర్షితులై చిన్నమారివీడు గ్రామానికి చెందిన సుమారు 80 మంది నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులకు తమ పూర్తి మద్దతు ప్రకటించి, భారీ మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. చిన్నమారివీడులో పెరుగుతున్న టీడీపీ బలం.. రాబోయే ఎన్నికల్లో విజయానికి సంకేతం! ప్రజల నమ్మకమే మన బలం, అభివృద్ధే మన లక్ష్యం అని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

ఘనంగా హజరత్ వన్నూరు వలి ఉరుసు మహోత్సవం

హోళగుంద పల్లె వెలుగు అక్టోబర్ : 29 మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో హజరత్ వన్నూరు వలి బాబా ఉరుసు మహోత్సవాన్ని గురువారం అత్యంత వైభవంగా

నిర్వహించారు. ఏటా నిర్వహించే ఈ సాంప్రదాయ ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో ఆధ్యాత్మిక ఎా తా వ ం ఙ ం సంతరించుకుంది. ఉరుసు ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన గంధ మహోత్సవాన్ని గురువారం తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. బాబా పవిత్ర గంధాన్ని భక్తులు తలపై మోసుకుంటూ, మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తుల జయజయధ్వానాలు, దైవచింతనతో గజ్జహల్లి పురవీధులన్నీ మార్మోగాయి. ఊరేగింపు అనంతరం గంధాన్ని తిరిగి వన్నూరు సాహెబ్ దర్గాకు తీసుకొచ్చి, బాబా దర్గాకు అత్యంత భక్తిశ్రద్ధలతో గంధ లేపనం చేశారు. అనంతరం దర్గా ప్రాంగణంలో భక్తులు, ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉరుసు మహోత్సవానికి గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి బాబాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఉరుసును విజయవంతం చేశారు.

15వ వార్డులో వైసీపీకి షాక్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని 15వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి జలీల్ అహ్మద్ కుమార్తె ఆలియా బేగం

తన భర్తతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో ఆయన సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని టీడీపీలో చేరగా, మంత్రి వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మంత్రి టీజీ భరత్ కర్నూలు నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆలియా బేగం తెలిపారు. రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహించరాదు

- శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి ప్రచారంపై నిషేధం
- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలి
- ఓటు వేయడానికి ఓటరు స్లిప్పు తప్పనిసరి కాదు
- అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, అక్టోబర్ 30వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారంపై నిషేధం అమల్లోకి వస్తుందని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగింపు సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచార నిషేధం అమల్లోకి వచ్చిన తర్వాత అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఎన్నికల ప్రచారం చేయరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

ఓటు వేయడానికి ఓటరు స్లిప్పు తప్పనిసరి కాదు

ఓటరు స్లిప్పు అందకపోయినా ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు స్లిప్పు తప్పనిసరి కాదని కమిషనర్ స్పష్టం చేశారు. ఓటర్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ష్ట్ర ్ ్ జూ ం : / / ం వ ఎ - వఎం.ఖజూ.స్త్రశీజ.ఱఅ/ఖజూంవఎ/ ను సందర్శించి తమ ఓటరు వివరాలు, పోలింగ్ కేంద్రం వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నట్లు నిర్ధారించుకుని, ఎన్నికల సంఘం ఆమోదించిన గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఎన్నికల ప్రచార నిషేధం, ప్రవర్తనా నియమావళి, ఓటరు వివరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని కమిషనర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నిర్వహణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధికి ఎన్డీఏ.. విధ్వంసానికి వైఎస్సార్‌సీపీ

-చెప్పాము.. చేస్తున్నాము.. చేస్తాము
స్థానిక సంస్థల్లోనూ కూటమిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలి
కేంద్రం--రాష్ట్రం--స్థానిక సంస్థల్లో ట్రిపుల్ ఇంజిన్ పాలనతో మరింత వేగంగా అభివృద్ధి

బనగానపల్లె, అక్టోబర్ 29, పల్లెవెలుగు ప్రజ

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కూటమి నాయకులు పేర్కొన్నారు. బనగానపల్లెలోని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, బనగానపల్లె జడ్పీటీసీ షేక్ బురానుద్దీన్, జనసేన సమన్వయకర్త బోయ భాస్కర్, జనసేన నాయకులు దోడియం గుర్రప్ప, కిట్టు, బీజేపీ నాయకులు లింగన్న తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ "చెప్పాము.. చేస్తున్నాము.. చేస్తాము" అనే విధానంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు మెగా డీఎస్సీ సహా సంక్షేమం, ఉపాధి, అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం అత్యంత అవసరమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు.

"అభివృద్ధికి ఎన్డీఏ.. విధ్వంసానికి వైఎస్సార్‌సీపీ" అనే విషయాన్ని గత, ప్రస్తుత పాలనలను పరిశీలిస్తే ప్రజలే గుర్తించగలరన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలను అధిగమిస్తూ సంక్షేమం, అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాజకీయాల్లో యువత, విద్యావంతులు, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన వారికి కూటమి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల్లోనూ సమర్థమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చన్నారు.

కంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, స్థానిక సంస్థల్లోనూ కూటమి పాలన ఉంటే "ట్రిపుల్ ఇంజిన్ సర్కార్" ద్వారా అభివృద్ధి ఫలాలు ప్రజలకు మరింత వేగంగా చేరుతాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్థానిక సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడంతో పాటు మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచవచ్చన్నారు.

అర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుగానే అప్రమత్తమై ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పరిస్థితులను సమీక్షిస్తూ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేశారని తెలిపారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల మధ్య సమన్వయంతో బనగానపల్లె నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కర్నూలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి టీజీ భరత్

-అవుట్‌డోర్ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నాం
-63వ వార్డులో టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగర

అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో వాకర్స్‌తో ఆయన మాట్లాడి, మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. దీనికి వాకర్స్ సానుకూలంగా స్పందిస్తూ కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో అవుట్‌డోర్ స్టేడియం అభివృద్ధి

కర్నూలు అవుట్‌డోర్ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. సుమారు రూ. 3.5 కోట్లతో స్టేడియంలో అభివృద్ధి పనులు చేపట్టామని, వాలీబాల్, పికిల్‌బాల్ వంటి క్రీడలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. సింథటిక్ వాకింగ్ ట్రాక్ పనులు జరుగుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ స్టేడియంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.

కర్నూలు నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని మంత్రి తెలిపారు. నగర అభివృద్ధిపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజల మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.

63వ వార్డులో ఎన్నికల ప్రచారం

అనంతరం మంత్రి టీజీ భరత్ కర్నూలు నగరంలోని 63వ వార్డులో టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి అమీనా ఖాతూన్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగర అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. టీడీపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పార్టీలో కష్టపడిన ప్రతి సైనికుడికి గుర్తింపు పక్కా: జనసేన కడప పార్లమెంట్ నిర్వాహక దళ్ శీలంశెట్టి లక్ష్మయ్య

పోరుమామిళ్ల, అక్టోబర్ 29 (పల్లె వెలుగు): "జనసేన పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి

ఒక్క కార్యకర్తకు, నాయకుడికి తప్పకుండా తగిన గుర్తింపు మరియు పదవి దక్కుతాయి" అని జనసేన పార్టీ కడప పార్లమెంట్ నిర్వాహక దళ్ శీలంశెట్టి లక్ష్మయ్య స్పష్టం చేశారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

12 ఏళ్ల నిబద్ధతకు దక్కిన గౌరవం:

పోరుమామిళ్ల మండలంలో గత 12 సంవత్సరాలుగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా నిబద్ధతతో సేవలు అందించాని లక్ష్మయ్య గుర్తుచేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తాను చేసిన కృషికి ఫలితంగానే, స్థానిక పోరుమామిళ్ల-1 స్థానం నుండి ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రజలు, పార్టీ శ్రేణుల ఆదరాభిమానాలతో తనను ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

నా వెనుక ఉన్న బలం నా భార్య ఉ తోటి మిత్రులు:

తన రాజకీయ ప్రయాణంలో ఎదురైన ప్రతి సవాలును దాటుకుని ముందడుగు వేయడంలో తన భార్య శీలంశెట్టి విజయలక్ష్మి పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. "నా ఎదుగుదలకు నా భార్య ఎంతో ప్రోత్సాహాన్ని అందించి, వెన్నుముకగా నిలిచింది" అని భావోద్వేగానికి గురయ్యారు. అదేవిధంగా, కష్టకాలంలో తన వెంబడి నడిచి, విజయంలో భాగస్వాములైన తోటి మిత్రులకు, పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

పోరుమామిళ్ల పట్టణాభివృద్ధే లక్ష్యం:

ఎంపీటీసీగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండే పోరుమామిళ్ల పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి ఒక సామాన్య శ్రామికుడిలా నిరంతరం శ్రమిస్తానని, అలాగే పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ రాబోయే రోజుల్లో తగిన పదవులు దక్కేలా తనవంతు ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

టీడీపీ కూటమి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం.

-యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా చంద్రబాబు ప్రభుత్వం కృషి.

-రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.

ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆదోని మండలం-2 పరిధిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా గురువారం జి. హోసల్లి, కడితోట్ల గ్రామాల్లో రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంపై ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో వివిధ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నారని మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. దీనివల్ల నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా,

పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రైతులు, వృద్ధులు, వితంతువులు, నిరుద్యోగులు సహా వివిధ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లు, తల్లికి వందనం,

అన్నదాత సుఖీభవ, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్లలో భోజనం వంటి పథకాలు ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వివరించారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి కురువ శంకరమ్మ, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కిష్టమ్మ, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఉమ్మి సలీం, రామస్వామి, కురువ రాఘవేంద్ర, శ్రీరాములు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు

33, 35, 42వ వార్డుల్లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి విస్తృత పర్యటన

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి విజ్ఞప్తి

అడుగడుగునా ఘనస్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమరంలో వైఎస్సార్ కాంగ్రెస్

పార్టీ ప్రచార జోరు పెంచింది. కల్లూరు అర్బన్ పరిధిలోని 33, 35, 42వ వార్డుల్లో పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తరఫున వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రామభూపాల్ రెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు.

ఈ ప్రచారంలో భాగంగా 33వ వార్డు అభ్యర్థి గాజుల శ్వేతా రెడ్డి, 35వ వార్డు అభ్యర్థి ఆదినారాయణమ్మ, 42వ వార్డు అభ్యర్థి రాజేశ్వరమ్మల తరఫున ఆయన ఆయా డివిజన్లలో ముమ్మరంగా పర్యటించారు. వీధివీధినా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఆత్మీయంగా పలకరించి, వార్డుల సమగ్ర అభివృద్ధికి పాటుపడే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి, అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

పార్టీ విజయమే ఏకైక లక్ష్యంగా క్షేత్రస్థాయి శ్రేణులను సమన్వయం చేస్తూ, ఎన్నికల కార్యక్షేత్రంలో కార్యకర్తలకు కాటసాని దిశానిర్దేశం చేశారు. పర్యటన సాగిన మార్గాల్లో స్థానిక ప్రజలు, మహిళలు, యువత కాటసాని రామభూపాల్ రెడ్డికి, కార్పొరేటర్ అభ్యర్థులకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో 33, 35, 42వ వార్డుల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేల ఆరోగ్య పరిరక్షణ పై రైతులకు అవగాహన .

రుద్రవరం. పల్లె వెలుగు : నేల ఆరోగ్య పరిరక్షణపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. మండల పరిధిలోని యల్లావత్తుల, శ్రీరంగాపురం గ్రామాలలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రమణయ్య ,కృష్ణమూర్తి , ఆదినారాయణ పాల్గొని నేలలు పరిశీలించి నేల పరిరక్షణ కోసం రైతు స్థాయిలో తీసుకోవాల్సిన పద్ధతులను వివరించారు. నేలలో సేంద్రియ కర్బనము తక్కువగా ఉందని వాటి పెరుగుదలకు పశువుల ఎరువు పచ్చిరొట్ట పైర్ల సాగును చేపట్టాలని రైతులకు సూచించారు. ప్రధానంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారైనా భూసార పరీక్షలు చేయించి వాటి ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టడం, పచ్చిరొట్ట పైర్లు అయిన జీలుగ, జనుము, నవధాన్యాల సాగు చేపట్టి పొలంలో కలియ దున్నడం, పంట వ్యర్థాలను కాల్చకుండా చేనులోనే కలియదున్నడం వలన భూమిలో జీవం పెరుగుతుందని రైతులకు వివరించారు. జీవ క్రిమి నాశినులైన ట్రైకోడెర్మా, సూడోమోనాస్, సేంద్రియ ఎరువులు వాడి భూమిలో సూక్ష్మజీవుల శాతం పెంచినట్లయితేనే వేసిన ఎరువుల యొక్క వినియోగ సామర్థ్యం పెరిగి దిగుబడును తెలుసుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీల్లో మానసిక ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన.

రుద్రవరం. పల్లె వెలుగు : విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఏపీ మోడల్ స్కూల్స్ మరియు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో

(కేజీబీవీ) మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగాల నియంత్రణ, సానుకూల ఆలోచనలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ సమస్యలను ధైర్యంగా పంచుకోవాలని, స్నేహితులతో ఆరోగ్యకరమైన సంబంధాలను కొనసాగించాలని, చదువుతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కౌన్సిలర్లు సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా కౌన్సిలర్ల సహాయం తీసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమాల్లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, కాలేజ్ స్టాఫ్ మరియు కేజీబీవీ ఎస్ఓ లక్ష్మీదేవి సిబ్బంది, దొర్నిపాడు కౌన్సిలర్ రామసుబ్బయ్య, ఆళ్లగడ్డ కౌన్సిలర్ విజయ్ కుమార్, చాగలమర్రి కౌన్సిలర్ సుబ్బయ్య రుద్రవరం కౌన్సిలర్ హనీఫా పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం, సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందుతాయని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

గాజులపల్లెలో ఎంపీటీసీ అభ్యర్థుల ప్రచారం

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని - 1,2 ఎంపీటీసీ కూటమి అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గురువారం ప్రతి వార్డుకు తిరుగుతూ ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థులు పడకండ్ల శ్రీదేవి, బుడ్డా శ్రీనివాసరెడ్డి కోరారు. వారు మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో ముందు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, పడకండ్ల నాగేశ్వరరావు, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, లక్ష్మీనారాయణ, రవికుమార్, విజయ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

6వ వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని 6వ వార్డు బ్రాపెట్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో యువ నాయకుడు కొంకా సిద్ధార్థ నాయుడు పాల్గొని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి టి. మణి, 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జగదీష్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ నాయుడు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డులోని ఇళ్లకు వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో స్థానిక ప్రజలతో మమేకమవుతూ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

కూటమి అభ్యర్థులను గెలిపించండి

మహానంది, పల్లె వెలుగు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారంలో జడ్పిటిసి, ఎంపిటిసి అభ్యర్థులతో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా మౌలాలి స్వామి వారికి ఎమ్మెల్యే ఫాతేహాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, కూటమి నేతలు కంచర్ల శివయ్య, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, పడకండ్ల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, సర్పంచ్ అస్లాం భాష, నల్లబోతుల మల్లికార్జున, పాశం శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

-యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

-నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నంద్యాలలో 5 కి.మీ., 10 కి.మీ. మారథాన్.

-డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే 112కు ఫోన్ చేయండి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నంద్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలు ఆవరణలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొని మారథాన్‌లో పాల్గొనడం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించి, మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా 5 కి.మీ., 10 కి.మీ. మారథాన్ నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు నాశనం

గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, వాటికి బానిసలై తమ విలువైన భవిష్యత్తును, విద్యా, ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసుకోవద్దని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సామాజిక జీవనానికి కూడా హాని కలిగిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ బాధ్యతగల పౌరులుగా ఎదగాలంటే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

డ్రగ్స్ నివారణలో యువత భాగస్వామ్యం కీలకం

మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలు, పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ కార్యకలాపాలు గుర్తించినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఆరోగ్యకరమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. 'సే నో టు డ్రగ్స్', 'రన్ ఫర్ ఎ డ్రగ్ ఫ్రీ టుమారో' వంటి నినాదాలతో మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ మారథాన్ ర్యాలీ కలెక్టరేట్ నుంచి ప్రారంభమై నూనెపల్లె హైవే బ్రిడ్జి, టెక్కె మార్కెట్ యార్డు మీదుగా గాంధీ చౌక్ వరకు చేరుకుని, తిరిగి అదే మార్గంలో కలెక్టరేట్‌కు చేరుకుంది.

డ్రగ్స్ సమాచారం ఉంటే 112కు ఫోన్ చేయండి: ఎస్పీ

జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం లేదా అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ప్రజల దృష్టికి వస్తే నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించేందుకు అత్యవసర పోలీసు సేవల నంబర్ 112ను సంప్రదించవచ్చని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని, డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ఖాదర్ బాషా, చిన్ని కృష్ణ, సబ్ కలెక్టర్ మనిషా తదితర అధికారులు పాల్గొన్నారు.

డణాపురంలో టీడీపీ--బీజేపీ కూటమి అభ్యర్థుల ముమ్మర ప్రచారం.

జడ్పీటీసీ అభ్యర్థి శంకరమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి నిత్యానందకు మద్దతుగా ప్రచారం.

ఆదోని (పల్లె వెలుగు): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఆదోని మండలం-2 పరిధిలోని డణాపురం గ్రామంలో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ, బీజేపీ కూటమి అభ్యర్థులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి శంకరమ్మ తరపున ఆమె భర్త కోసిగి బసవరాజు, ఎంపీటీసీ బీజేపీ అభ్యర్థి పాతంటి నిత్యానంద కలిసి గ్రామంలోని ప్రజలను కలుసుకుంటూ ప్రచారం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమానికి రాష్ట్ర కురవ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు చిన్నహరివనం వేణుగోపాల్ రెడ్డి, బసాపురం రామస్వామి, చాగి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లిన కూటమి నాయకులు స్థానిక ప్రజలను కలిసి ఎన్నికల్లో తమ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డణాపురం టీడీపీ నాయకులు ఓంకారప్ప, మాజీ ఎంపీటీసీ అంజి, రాఘవేంద్ర, శేషన్న, శ్రీరాములు, మాజీ సర్పంచ్ మల్లికార్జునతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో నిఘా విఫలం

ప్రొఫెసర్ లాప్టాప్ చోరీ

మహానంది, పల్లె వెలుగు మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో నిఘా విఫలమై ఓ ప్రొఫెసర్ కి చెందిన లాప్టాప్ చోరీకి గురైనట్లు తెలిసింది. ఈ ఘటన బుధవారం జరగడంతో గురువారం మహానంది ఎస్ఐ ఎల్. శివాంజల్ కు కళాశాల సిబ్బంది మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కళాశాలలో పరిపాలన విభాగంలో ఓ డిపార్ట్మెంట్ కు చెందిన లాప్టాప్ ను యదేచ్ఛగా ఓ వ్యక్తి తీసుకుపోవడం సీసీ కెమెరాలు రికార్డు అయినట్లు తెలిసింది. ఒక ప్రైవేట్ వ్యక్తి డిపార్ట్మెంట్ లోకి యదేచ్ఛగా వెళుతున్న ప్రశ్నించే సిబ్బంది లేకపోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. పరిపాలన భవనంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొంటే విద్యార్థుల పరిస్థితి ఏంటి అని..? విద్యార్థులకు భద్రత ఉందా.. అని అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కళాశాల ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని భద్రత పెంపొందించాలని ప్రజలు కోరుతున్నారు.

18వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం చేసిన కమ్మ సువర్ణ,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 29 ఎమ్మిగనూరు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా టిడిపి కౌన్సిలర్ అభ్యర్థి మహేంద్ర బాబు సతీమణి కమ్మ సువర్ణ 18వ వార్డు లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హామీల అమలులో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రచారంలో వివరిస్తున్నామని వార్డులో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.గెలిపిస్తే వార్డులోని ప్రజలు కోరిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాలలో అభివృద్ధి ఎక్కడ?

-మూడేళ్లలో ఏం చేశారో చెప్పుకోలేని పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ.

ప్రజలకు కావాల్సింది .. మాయ మాటలు కాదు చేతల్లో కనిపించే అభివృద్ధి.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ లో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నేడు వైసిపి చైర్మన్ అభ్యర్థి దాల్ మిల్ అమీర్,40వ వార్డు వైసీపీ అభ్యర్థి జాకీర్ హుస్సేన్, 41వ వార్డు నాగేశ్వరరావు, 14.వార్డు వైసీపీ అభ్యర్థి షేక్ అక్బర్ హుస్సేన్, 17.వార్డు వైసీపీ అభ్యర్థి మార్తాల అనుష రెడ్డి, 49 వ వార్డు వైసీపీ అభ్యర్థి గొల్ల వెంకటలక్ష్మి ల గెలుపు కోసం మాజీ శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించి వైసిపి అభ్యర్థులను చైర్మన్ అభ్యర్థిని ఇద్దరికీ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నంద్యాలలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో అధికార పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రశ్నించారు. మూడు సంవత్సరాల పాలనలో నంద్యాల ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో వివరించలేని పరిస్థితి తెలుగుదేశం పార్టీకి ఏర్పడిందని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం లో కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని అందించిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి సంక్షేమ పథకం ప్రజల వద్దకే అందించిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల ఊసే లేదని ప్రజలకు అందించాల్సిన పథకాలు పక్కదారి పట్టే విధంగా పాలకులు చేస్తున్నారని అన్నారు . ప్రతిపనికి ఒక రేటు పెట్టడం తెలుగుదేశం నాయకులకే దక్కిందన్నారు. మున్సిపల్ ఎన్నికలలో ప్రజలందరూ తెలుగుదేశం చేసిన మోసాన్ని గుర్తించుకొని వైసీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ,చిత్రలేఖన పోటీలు.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ పోటీల్లో " మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం", "డ్రగ్స్ వద్దు -- జీవితమే ముద్దు " సోషల్ మీడియా నేటి యువతకు వరమా శాపమా" కృత్రిమ మేధస్సు మన భవిష్యత్తుకు వరమా? శాపమా? " పోలీసులు ప్రజల భాగస్వామ్యంతో సురక్షిత సమాజం వంటి అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను వ్యాసాలు, ఉపన్యాసాలు, చర్చలు, చిత్రలేఖనం రూపంలో వ్యక్తపరిచారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు, దేశభక్తి, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణలో యువత పాత్ర వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, పోలీసు శాఖ పట్ల గౌరవభావం పెంపొందించడంతో పాటు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే సందేశాన్ని అందించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవా స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని జిల్లా పోలీసు శాఖ పేర్కొంది.

పై పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుంది.

నంద్యాల పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలలో 3వ వార్డు, 26వ వార్డు, 52వ వార్డులలో జోరుగా ప్రచారం.

కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి నంద్యాల.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. మూడవ వార్డు

సిపిఐ అభ్యర్థి ఎస్ బాబా ఫక్రుద్దీన్ కంకి కొడవలి గుర్తు సీరియల్ నెంబర్ 3పై ఓటు వేసి వేయించి గెలిపించాలని జోరుగా ప్రచారం నిర్వహించారు.

26వ వార్డు సిపిఐ అభ్యర్థి పాలే సుశీలమ్మ కంకి కొడవలి గుర్తు సీరియల్ నెంబరు రెండు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని,

52 వ వార్డు సిపిఐ అభ్యర్థి ఎస్ ఈశ్వరమ్మ కంకి కొడవలి గుర్తు సీరియల్ నెంబర్ 2 పై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఈరోజు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రచారాలు నిర్వహించడం జరిగింది.

ఈ ప్రచార కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, ఏ ధనుంజయ్, పాల్గొని సీపీఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు గారి బృందంతో ప్రచారం నిర్వహించడం జరిగింది.